# సిపిఐ నియోజకవర్గ మహాసభలు జయప్రదం చేయండి

## – సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య




**ఆలూరు రూరల్, జూన్6, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో నిర్వహించే సిఇపిఐ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పిలుపునిచ్చారు. భారతకమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆలూరు మండలకే ంద్రంలోని సిద్దేశ్వరకాలనీ సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా గిడ ్డయ్య మాట్లాడుతూ భారత గడ్డపై వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఘనత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. అనేక నిర్బంధాలను ఎదిరించి దేశ స్వాతంత్ర్యపోరాటంలో అనేక మంది ప్రాణాలర్పించిన చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ నిత్యం బడుగుబలహీనవర్గాల ప్రజలకొరకు, కార్మిక, కష్టజీవుల కొరకు అలుపెరగని పోరాటాలు చేస్తూ కేంద్రరాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పేదల పక్షాన నిలబడి ప్రజల మన్ననలు పొందుతున్నదన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారం లోనికి వచ్చిన ఎన్‌డిఏ కూటమి ప్రభ్యం ప్రజలకు వాగ్దానాలను విస్మరిస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల్లో వైషమ్యాలను సృష్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నదనా న్నరు. రాష్ట్రంలో ఏడాది క్రితం ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయక కాలయాపన చేస్తున్నదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలం అయిందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పినమాట నిలబెట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ప్రజావ్యతిరేక విదానాలను విడనాడి ప్రజారంజక పాలన అందించాలన్నారు. లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటాలు చేయడానికి ఎర్రజెండా ముందుండి పోరాటలు చేస్తుందని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామనాయకులు నాగేష్,చన్నిఉచ్చిరప్ప, కాశీం, హనుమంతు, చాకలినరసప్ప, వీరేశం, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు మద్దిలేటిశెట్టి, వ్యవసాయ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, ఎఐటియుసి తాలుకా కార్యదరి రంగన్న, రైతుసంఘం కార్యదర్శి చాపలగోపాల్, సిద్దేశ్వరకాలనీ శాఖ కార్యదర్శి సిద్దలింగ, పెద్దహోతూరు శాఖ కార్యదర్శి వన్నూర్‌వలి, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# అవసరానికో..రేటు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఒకరి పేరు తొలగించి మరొకరి పేరిట రాయడం, రికార్డులో ఉన్న పేర్లను కంప్యూటర్లలో నమోదు చేయకపోవడం, ఇలా కొన్ని ఫైల్ పెండిగ్‌లో ఉంచి తమ చుట్టూ తిప్పుకొవడం, తహశీల్దార్ సంతకాలు చేసి దరఖాస్తులను విచారణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ..ఇలా ప్రతి పనికి, అవసరానికో (రేటు) ఫిక్స్ చేసి ముడుపులు ముడితేనే పని చేసేందుకు ఆసక్తి చూపుతున్నాడని భాదితులు ఆరోపిస్తున్నారు. ఇలా ఆ అధికారి సామాన్య ప్రజల నుండి అందినకాడికి డబ్బు గుంజుతున్నట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా రెవిన్యూ శాఖలో పాతుకు పోయిన కింది స్థాయి అధికారులు, సిబ్బంది, అనధికారి వ్యక్తులు, కంప్యూటర్ ఆపరేటర్లతో ఉన్న పరిచయాలను తమ సంపాదనగా మార్చుకుంటున్నట్లు సమాచారం. ప్రభుత్వ, అసైన్డ్ భూములు అనే విషయాన్ని మర్చిపోయి కాసులకు కక్కుర్తి పడుతూ ఇష్టానుసారంగా ఇచ్చేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో, మండలాల్లో భూములకు ధరలు అధికంగా ఉండటంతో రెవిన్యూ కింది స్థాయి అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. పచ్చని పంట పోలాలను నాశనం చేసి రియల్ పంట పండించేందుకు కొంత మంది రియల్టర్లు రైతులకు కోట్ల కట్టలను ఆశచూపి వ్యవసాయ భూములను కొనుగోలు చేశారు. వ్యవసాయ భూమిని ఇతర అవసరాలకు వినియోగిస్తున్నందున నిబంధనల ప్రకారం దానిని వ్యవసాయేత భూమిగా మార్చుకోవాలని నిబందనలు ఉన్నాయి. ఇందుకు గాను మార్కెట్ విలువపై కొంత శాతం కన్వర్షన్ ఫీజును రెవిన్యూ శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఎమ్మిగనూరు ప్రాంతంలో రియల్టర్లు ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలిచ్చి కన్వర్షన్ ఫీజుకు ఎగనామం పెడుతున్నా సంబంధిత రెవిన్యూ శాఖాధికారులు ఏమి చేస్తున్నట్లు..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరి కొంతమంది రెవిన్యూ కార్యాలయంలో ఆ అధికారే కాకుండా గ్రామ వీఆర్వోలు కూడ రియల్టర్లుతో చేతివాటానికి అలువాటు పడి వత్తాసు పలుకుతున్నారనే చర్చ జోరుగా సాగుతుంది. ఇలా రెవిన్యూ కార్యాలయంలో దరఖాస్తు దారుల నుంచి వసూళ్లు చేస్తున్న అవినీతి వీఆర్వోలపై ఏసిబి అధికారులు నిఘా ఉంచి వారి అక్రమ వసూళ్లకు కల్లెం వేయాలని దరఖాస్తు దారులు కొరుతున్నారు.

## వైభవంగా గాయత్రి మాత జయంతి వేడుకలు

**ఆస్పరి, జూన్ 6, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని శంకరబండ గ్రామ సమీపంలోని రామతీర్థం కొండపై కొలువైన శ్రీ వేదమాత గాయత్రీ దేవి ఆలయంలో గాయత్రీ దేవి జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం వినాయకుడు సుబ్రమణ్య స్వామికి, అమ్మవారికి, పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాయత్రీ హోమాన్ని వేద పండితుల రూప మోహన్ శర్మ ఆధ్వర్యంలో భక్తులచే చేయించారు. అమ్మవారికి భక్తులు ఒడి బియ్యాన్ని సమర్పించారు. అనంతరం భక్తులు మహా మంగళ హారతి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అమ్మవారి జయంతి వేడుకలకు ఆదోని, పత్తికొండ, ఆస్పరి,తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్య క్రమం చేశారు. రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహించారు.

## కొలిమిగుండ్లలో దొంగతనం కేసు నమోదు

**కొలిమిగుండ్ల, జూన్ 6, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండలపరిధిలోని తుమ్మలపెంట గ్రామంలో సింగిరి రాజారెడ్డి నాపరాతి గనిలో గత నెల 15-05-2025న లక్ష 20 వేల రూపాయల విలువచేసే కరెంటు మోటర్, కరెంట్ వైరు మరియు ఐరన్ రాడ్స్ ఏవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేశారని శుక్రవారం కొలిమిగుండ్లపోలీస్‌స్టేషన్ వద్దకు వచ్చి సింగిరి రాజారెడ్డి ఫిర్యాదు చేశారు. దొంగతనం కేసునమోదచేసి విచారణ చేస్తున్నట్లు సిఐ ఎం రమేష్ బాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బదిలీపై వెళ్లిన తహసిల్దార్ రమాదేవి కు ఘనంగా వీడ్కోలు

**తుగ్గలి, జూన్ 6, ప్రభాతవార్తః**



తుగ్గలి మండలం తహసిల్దార్ రమాదేవి ను మంత్రాలయం మండలం తహసిల్దార్ గా ఉన్నతాధికారులు నియమించడంతో శుక్రవారం సాయంత్రం తహసిల్దార్ కార్యాలయంలో ఆమెకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రెవెన్యూ ఉద్యోగులు, వీఆర్వోలు మాట్లాడుతూ తహసిల్దార్ రమాదేవి చక్కగా విధులు నిర్వహించి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. అలాగే ప్రజల సమస్యలు ను ఎప్పుడు కప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మన్నులు పొందారని తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ తాను దాదాపు పది నెలలు తుగ్గలి మండలంలో విధులు నిర్వహించానని, ఇక్కడ ప్రజలు ఎంతో మంచివారని ఆమె తెలిపారు. అలాగే తమ సిబ్బంది కూడా తమకు సహకారం చక్కగా అందించారని, ఇలాంటి ప్రాంతం వదిలి వెళ్లడం బాధాకరమని, అయినప్పటికీ తాము ప్రభుత్వ ఉద్యోగులు కాబట్టి అధికారులు ఎక్కడికి బదిలీ చేసిన అక్కడికి వెళ్లి ప్రభుత్వ ఆశయాలు నెరవేరుస్తూ, ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం తమపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు, సీనియర్ అసిస్టెంట్ రాముడు, మండల సర్వేయర్ సుధాకర్, వీఆర్వోలు సి. నాగేంద్ర, నవీన్ పటేల్ రెడ్డి, నాగలక్ష్మి, కాశి రంగనాథ్, స్వరూప, రంగన్న, రాజేశ్వరి, నయూమి, నాగేంద్ర, కృష్ణారెడ్డి, లక్ష్మి, తిమ్మయ్య, గోపాల్ ,రాజేశ్వరి, రహిమాన్, రంగప్ప, సచివాలయ సర్వేయర్లు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమీ ప్రభుత్వంలోనే టైలర్ల సమస్యలు పరిష్కారం



**గోనెగండ్ల, జూన్, 6, ప్రభాతవార్త:**
కూటమీ ప్రభుత్వంలోనే టైలర్ల సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా టైలర్ల అసోసియేషన్ కార్యదర్శి నజీర్‌అహమ్మద్, గోనెగండ్ల టైలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహులు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ టైలర్ల సమస్యలను పరిష్కారించే కార్యక్రమంలో బాగంగా రాష్ట్ర టైలర్ల ఫెడరేషన్‌ను కూటమీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని రాష్ట్ర ఛైర్మన్‌గా ఆకాశపు స్వామిని నియమించినట్లు వారు తెలిపారు. రాష్ట్ర టైలర్ల ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను ప్రకటించడం పట్ల వారు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9వ తేదిన గోనెగండ్లలో జిల్లా టైలర్స్ అసోసియేషన్ సభను జిల్లా అధ్యక్షుడు ఎస్. ఖాలీల్‌బాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల సంఘం నాయకులు కాసీం, ఖాదర్‌బాషా, కాసీంపటేల్, అల్లాబకాష్ పాల్గొన్నారు.

# నగరంలో బ్యానర్లు, పోస్టర్లు తొలగింపు

## నగరపాలక సంస్థ

**కర్నూల్ మున్సిపాలిటీ జూన్ 2 ప్రభాతవార్త :**
శుక్రవారం నగరంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, నగరపాలక సంస్థ కౌన్సిల్ సంఖ్య 78 తీర్మానానికి విరుద్ధంగా వివిధ ప్రాంతాల్లో అతికించిన పోస్టర్లు, జెండాలు, బ్యానర్లను శుక్రవారం నగరపాలక సిబ్బంది తొలగించారు. గత కొంత కాలంగా నగర సుందరీకరణ పనులను పాడు చేయొద్దని విజ్ఞప్తి చేస్తున్న నగరపాలక, తాజాగా మంగళవారం నుండి వాటి తొలగింపునకు శ్రీకారం చుట్టింది.








## వైభవంగా సుంకులపరమేశ్వరీ విగ్రహా ప్రతిష్ట

**కొత్తపల్లె, జూన్ 6, ప్రభాతవార్తః**



మండలంలోని బట్టువారి పల్లెగ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సుంకులపరమేశ్వరీ పోతురాజు సహిత నబిశిల విగ్రహా ప్రతిష్టమహోత ్సవం శుక్రవారం అంగరంగవైభవంగా జరిగింది. మూడవరోజు ఉత్స వ మూర్తులకు ఉదయం ప్రభాతపూజ, గణపతి పూజ విగ్రహాలకు యంత్రాలకు అభిషేకం, కర్పూర హారతి వంటి విశేష పూజ కార్యక్రమాలు వేద పండితులు వేదమంత్రోశ్చరణల నడుమ నిర్వహించారు. అదేవిధంగా చిత్రనక్షత్రయక్త కర్కాటకలగ్నం నందు యంత్ర ప్రతిష్ట, విగ్రహా ప్రతిష్ట కార ్యక్రమాలను పండితులు సాంప్రదాయానుసారంగా నిర్వహించారు. అనంతరం కాక్షజ్వాల, కుష్మాండబలి ప్రధానం. ప్రధాన దేవతహోమం, పూర్ణహుతి ఆశీర్వవచనం మహా మంగళహారతి వంటి విశేష పూజలతో పాటు అన్నశాంతి కార్యక్రమాలు చేశారు.

## ఘనంగా కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు గారి జయంతి



**నందికొట్కూరు, జూన్ 6, ప్రభాతవార్తః**
సిపిఐ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామ్యవాది, తెలంగాణా సాయుధ పోరాటంలో నాయకుడు రాజేశ్వరరావు గారి 110 వ జయంతి సందర్భంగా సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు రఘురాం మూర్తి,శ్రీనివాసులు ,స్వాములు, శంకర్ నాయుడు తదితరులు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీరాంధ్ర ప్రాంతపు సంపన్న రైతు కుటుంబంలో 1915 జూన్ 6 న జన్మించాడు 28 సంవత్సరాలకు పైగా భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.) కి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండి తడిత పీడిత వర్గ ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్మించిన మహానుభావుడని కొనియాడారు 1992లో ఆనారోగ్యకారణాల వల్ల విరమించుకున్నాడు అంతర్జాతీయ కమ్యూనిస్టు దృక్పథంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను, శాంతి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్ళినందుకు రాజేశ్వరరావును ఆర్డర్ ఆఫ్ లెనిన్‌ఖి అవార్డు తో సత్కరించారని ,దేశ సమైక్యతను కాపాడడం కోసం బాబ్రీ మసీదు ను మ్యాజియంగా కాపాడాలని, రాజీ ఫార్ములా ప్రతిపాదించాడన్నారు ఆయనకు నివాళులు అర్పించిన వారిలో ఏఐటీయూసీ నాయకులు ఉస్మాన్ భాష, మున్నా,ప్రతాప్,మధు,శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఇండోర్ స్టేడియాన్ని వెంటనే పూర్తి చేయండి

### – ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**ఆదోనిలీగల్, జూన్06, ప్రభాతవార్త;**
ఆదోని పట్టణంలోని కిష్టప్ప నగర్‌లో ఉన్న ఇండోర్ స్టేడియాన్ని ఎస్ఎఫ్ఐ బృందం శుక్రవారం సందర్శించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణాధ్యక్షుడు శశిధర్ మాట్లాడుతూ 2018లో టీడీపీ ప్రభుత్వం రూ.2 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఆర్టీసీ బస్టాండు వెనక విల్లా కిష్టప్ప నగర్‌లో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ 2017-18 ఎన్టీఆర్ క్రీడా వికాస్ కేంద్రం ఇండోర్ స్టేడియం నిర్మాణం పనులను 2018 ఫిబ్రవరిలో ప్రారంభించారన్నారు. దాదాపు ఐదేళ్ల నుంచి మొండి గోడలకే పరిమితమయ్యిందని, ఐదేళ్లలో ఒక్క ఇటుక కూడా పడలేదన్నారు. దీంతో క్రీడాకారులు తీవ్ర నిరాశకు గురయ్యారని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి పనులను ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేఆరు. ఆదోని నుంచి ఎందరో రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా రాణిస్తున్నారన్నారు. స్టేడియం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇండోర్ స్టేడియం పనులు ఇప్పటికే 60 శాతం పూర్తి అయ్యిందని, ఆదోని నియోజకవర్గ ఎమ్మెల్యే డా.పార్థసారథి స్పందించి ఇండోర్ స్టేడియం పనులను ప్రారంభించి వెంటనే పూర్తి చేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడాకారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, వెంకట్, ఉచ్చీరప్ప, ఉత్తేజ్, వినయ్, శివ, రాజు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వాలి




**ఆస్పరి, జూన్ 6, ప్రభాతవార్తః**
మండలంలో వివిధ గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేపట్టి ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కైరుప్పల గ్రామంలో నెలకొన్న సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించి డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయించాలన్నారు. బీసీ ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు వేసి ఇంటింటి కోలాయిలు కనెక్షన్లు ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి దాదాపు 8వారాలు వేతనాలను మంజూరు చేయాలన్నారు. గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించాలన్నారు. భూమి లేని నిరుపేదలకు భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి రవి,పెద్ద వీరభద్ర,నాయకులు నరసింహులు, వెంకటేష్,వీరేష్,శేఖర్, హుసేని,రంగన్న, రమేష్ శాంతరాజు, నాగేంద్ర,ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పోర్టల్ సేవలు నిలుపుదల

**నంద్యాల టెక్కె, 06 జూన్, ప్రభాతవార్త:**
గ్రామ, వార్డు సచివాలయ శాఖ నిర్వహిస్తున్న ఏపీ పోర్టల్ సేవలు శనివారం ఉదయం నుండి నిలుపుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని నంద్యాల ఎంపీడీఓ సుగుణ శ్రీ తెలిపారు. పోర్టల్ పనుల నిర్వహణ నిమిత్తం మైక్రోసాఫ్ట్ అజ్యూర్ క్లౌడ్ నుండి ఏపీ రాష్ట్ర డేటా సెంటర్‌కు తరలింపులో భాగంగా 7వ తేది శనివారం ఉదయం నుండి 10వ తేది మంగళవారం రాత్రి వరకు అందించే సేవలను ప్రభుత్వం నిలుపుదల చేస్తుందన్నారు. ఆదాయ ధృవీకరణ పత్రం, సమగ్ర ధృవీకరణ పత్రం, భూమి మ్యూటిషన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థల పట్టాలు, వృద్ధాప్య ధృవీకరణ పత్రాలు, వివాహ ధృవీకరణ పత్రం, రెవెన్యూ వాటర్ ట్యాక్స్, పట్టణ పరిపాలన సంబంధిత సేవలు, మత్స్య శాఖ సేవలల్లో నిలుపుదల ఉంటుందని మిగిలిన ఇతర ప్రభుత్వ సేవలు యధావిధిగా అందుబాటులో ఉంటాయని ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని గ్రామ వార్డు సచివాలయ శాఖ కోరినట్లు ఎంపీడీఓ తెలిపారు.

# అవయవదానం చేసిన మహిళ సుజాతకు ఘన నివాళి

**– జిల్లా ఎస్పి ఆదేశాలమేరకు పార్థివదేహాన్ని ప్రోటోకాల్ వాహనాలు ఏర్పాటుచేసి ఘన నివాళులు**
**–నివాళులర్పించిన వివిధపార్టీల ప్రతినిధులు, విద్యార్థి సంఘ నాయకులు**



**నంద్యాల, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లాలో అవయవదానం చేసిన తొలి మహిళ సుజాత పార్థివదేహానికి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు అధికారులు ఘనంగా నివాళులర్పించారు. నంద్యాల మండలంలోని గుంతనాల గ్రామానికి చెందిన బొప్పనాగేంద్రగౌడ్ కుమార్తె సుజాత గోస్పాడు మండలం తేళ్లపురి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైంది. నంద్యాలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్‌డెడ్‌కు గురైంది. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులు తల్లిదండ్రులు నాగేంద్రగౌడ్, శేషమ్మ, సోదరి,సోదరుడు విజయలక్ష్మి, నాగసునీల్‌రవి, తదిఇతరులు సుజాత కోరికమేరకు అవయవ దానం చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తూ నంద్యాల రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరిని సంప్రదించగా ఆయన స్పందించి మెరుగైన సౌకర్యాల కోసం కర్నూలుకు పంపారు. శుక్రవారం ఉదయం కర్నూలు రెడ్ క్రాస్ చైర్మన్ డా.కెజి.గోవిందరెడ్డి సహకారంతో ఎపి ప్రభుత్వ జీవన్ దాన్ ట్రస్ట్ వారి సూచనమేరకు కిమ్స్ హాస్పిటల్‌లో సుజాత దేహం నుంచి రెండు కళ్లు, రెండు కిడ్నీలు, గుండె, రెండు ఊపిరితిత్తులు సేకరించి అవసరమైన 6మంది జీవితాల్లో వెలుగులు నింపారు. కర్నూలు నుంచి నంద్యాల బొమ్మలసత్రానికి వాహనం చేరుకున్న వెంటనే పార్థివదేహానికి పూలవర్షం కురిపించారు. పలువురు అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు వివిధసంఘాల నాయకులు నివాళులర్పించారు. పోలీసు వాహనాలు, ప్రొటోకాల్ వాహనాలతో స్వగ్రామమైన గుంతనాలకు పార్థివదేహాన్ని తరలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శివారెడ్డి, ఆర్‌డిఓ విశ్వనాథ్, డిఎస్‌పి మందజావలి ఐపిఎస్, మంత్రి ఫరూక్ కుమారుడు ఫయాజ్, నంద్యాల అర్బన్, రూరల్ తహశీల్దార్లు ప్రియదర్శిని, శ్రీనివాసులు, మూడవ పట్టణ సిఐ కంబగిరిరాముడు, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి కోశాధికారి నాగేశ్వరరావు, జిల్ల కమిటీ సభ్యులు ఉస్మాన్‌బాష, రెడ్ క్రాస్ సీనియర్ నాయకులు నాగేశ్వరరెడ్డి, మండల నాయకులు సోహెల్, మాస్టర్‌స్కూల్ కరస్పాండెంట్ హలీమా, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు మునిస్పల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ సహకారంతో జిల్లాలో మొట్టమొదట అవయవదానం చేసిన సుజాతకు ఘననివాళులు అర్పించడానికి సహకరించిన జిల్లా కలెక్టర్ , జిల్లా అధికారులు, పోలీసు అధికారులకు, అవయవ దానానికి సహకరించిన సుజాత కుటుంబీకులకు రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి ధన్యవాదాలు తెలియజేశారు. తన సోదరి సుజాత అవయవాలను దానం చేయాలనే మా అంకాక్షను, చెల్లి కోరికను నెరవేర్చిన రెడ్‌క్రాస్ సహకరించిన వారికి విజయ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతులు వ్యవసాయాన్ని వ్యాపారంగామార్చుకుని అధిక ఆదాయం పొందాలి - శాస్త్రవేత్త ధనలక్ష్మి



**పగిడ్యాల, జూన్ 6, ప్రభాతవార్త :**
రైతులు కేవలం వ్యవసాయ మాత్రమే కాకుండా అనుబంధ రంగాలైన పశుపోషణ ఉద్యానవంటి వాటిపై దృష్టిసారించి వ్యవసాయం వ్యాపా రంగా మార్చుకొని అధిక ఆదాయం పొందాలనీ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త ,హెడ్ ధనలక్ష్మి అన్నారు. పగిడ్యాల మండలం సంకిరేణిపల్లెలో శుక్రవారం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ భారత వ్యవసాయ పరిశోధన మండలి సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ కృషివిజ్ఞాన కేంద్రం యాగంటి పల్లె ద్వారా వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే ప్రధాన శాస్త్రవేత్త హెడ్ ధనలక్ష్మి రైతులు ఖరీఫ్ ముందు చేపట్టవలసిన సన్నద్ధత కార్యక్రమాల గురించి వివరించారు. ఇందులో భూసార అధారిత ఎరువుల యాజమాన్యం ,విత్తన శుద్ధి , పంట మార్పిడి అంతర పంట విదానాలను గురించి తెలిపారు. మొక్కజొన్న కంది, వరి పంటల్లో సస్యరక్షణ చర్యలైన విత్తనశుద్ధి తెగుళ్లు, పురుగుమందుల యాజమాన్య పద్దతులపై అవహన కల్పించారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త రవిగౌడు, మండల వ్యవసాయశాఖ అధికారి జ్యోతికుమార్, సర్పంచ్ యర్రం ప్రభాకరెడ్డి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు II మంది మోడల్‌స్కూల్ విద్యార్థులు ఎంపిక

**పాములపాడు రూరల్, జూన్ 6, ప్రభాతవార్తః**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ మీన్స్‌కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పథకానికి పాములపాడు మోడల్‌స్కూల్ 11 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నాగరవీంద్ర తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు వి లిలేశ్వర ఆచారి, కాంతం శ్లోక, ముల్లా అమానుల్లా, కె కార్తెకేయాచారి, ఆర్ ధరణిశ్వర్‌గౌడ్, వి భరత్, కె పల్లవి, కె ప్రణిత, వి వెంకట రోహిత్, బి మణిచరణ్ తేజ, ఎం నాగేశ్వర్‌రావు అనే విద్యార్థులు ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుండి ఇంటర్ సెకండియర్ వరకు ప్రతిసంవత్సరం రూ.12 వేలు స్కాలర్‌షిప్ అందుతాయన్నారు. పరీక్షల్లో విద్యార్థులు సాధించిన విజయానికి ఉపాధ్యాయుల సమిష్టి కృషి ఉందన్నారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

# బాలికలు క్రీడలపై ఆసక్తి కనపరచాలి

**:-ఐసిడిఎస్ సిడిపిఓ నరసమ్మ**



**మంత్రాలయం,జూన్ 6,ప్రభాతవార్త:**
మండలంలోని బాలికలు అందరూ క్రీడలపై ఆసక్తి కనపరచాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సిడిపిఓ నరసమ్మ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో కిషోర వికాస ం కార్యక్రమంలో భాగంగా బాలికలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బాలికలకు,మహిళలకు శారీరక వ్యాయామం తప్పకుండా చేయాలన్నారు.ఆటలపై ప్రత్యేక శ్రద్ధ వహించి క్రీడల్లో పాల్గొనాలని సూచించారు.అదేవిధంగా బాల్యవివాహాలు చేయడం మానుకోవాలన్నారు.బాల్య వివాహాలను ఎవరైనా ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు నాగలక్ష్మి,భాగ్యలక్ష్మిభాయి,గోవిందమ్మ,అఖిల,కాత్యాయని తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీలలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పాత్ర ముఖ్యమైంది



**కర్నూలు అర్బన్, జూన్ 6, ప్రభాతవార్తః**
మార్కెట్ కమిటీలలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పాత్ర ముఖ్యమైందని ప్రభుత్వ ఉద్యోగల సంఘం అధ్యక్షుడు కెఆర్ సూర్యనారాయణ అన్నారు. 3వ జనరల్ కౌన్సిల్ సమావేశాలకు మార్కెట్ కమిటీ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగలు తరుపున ముఖ్య అతిధులుగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అద్యక్షుడు కెఆర్ సూర్యనారాయణ విజయవాడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్‌వర్తింప చేయాలని, జీవో నం.814ను అమలు చేయాలని ఔట్‌సోర్సింగ్ వారికి రెగ్యులర్ ఉద్యోగులు మాదిరిగానే 62 సంవత్సరాలు వర్తింపచేయాలని రిటైర్ అయిన ఉద్యోగికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగి సర్వీసులోఉండగా మరణిస్తే ఆ కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఆ ఉద్యోగం ఇవ్వాలని, సహజంగా మరిణిస్తే మట్టిఖర్చులకు ప్రస్తుతం వున్న రూ.15000 వేలను రూ.25,000 వేలకు పెంచాలని, సహజంగా మరిణిస్తే రూ.2 లక్షలను రూ.5 లక్షలకు పెంచాలన్నారు. రాష్ర ంలో 236 మార్కెట్ కమిటీలుంటే రెగ్యులర్ ఉద్యోగులుగా సుమారు 600 మంది మాత్రమే పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మార్కెట్ కమిటీలకు సంబంధించి చెక్‌పోస్టుల వద్ద సెస్సు వసూలు చేయడంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. ఈసమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి కిరణ్, రాష్ట్ర సలహాదారు బి శ్రీరాములు, జిల్లా కోశాధికారి పి బతుకన్న, జిల్లా సహాయ కార్యదర్శి జి చెంచన్న తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి... వన మహోత్సవ సంరక్షన చేద్దాం..

**: ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా**
**: ప్రభుత్వ కళాశాల మైదానంలో పర్యావరణంపై అవగాహన**



**ఆత్మకూరు,జూన్06,ప్రభాతవార్త:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాని పురస్కరించుకోని మొక్కల సంరక్షణపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకోవడంలో ముందుండాలని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెప్మా, మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన మహోత్సవం సంరక్షణ చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని తెలిపారు. మొక్కలు నాటి పర్యావరణం కాపాడుకునే విదంగా అవగాహన కల్పించుకోవాలని తెలియజేశారు. పచ్చదనం పరిశుభ్రత ఉండడంతోనే పర్యావరణం పచ్చనిచెట్లు ఉంటే వర్షాలు పడి అధిక పంటలు పండి ఆక్సిజన్ సరైన సమయంలో మొక్కల ద్వారా వస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా లక్షలాది మొక్కలను నాటడం జరిగిందని వివరించారు. అందులో భాగంగానే ఆత్మకూరు పట్టణంలో మున్సిపాలిటి పరిధిలో పలు చోట్ల ఆహ్లాదకరమైన ప్రదేశాలలో మొక్కలు నాటడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, అమినిటిస్, మెప్మా టిఎంసి వెంకటేశ్వర్లు, పొదుపు సంఘాల నాయకురాలు సరోజ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తీర్ణులైన దూదేకుల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**చాగలమర్రి, జూన్ 6, ప్రభాతవార్త:**



మండలంలో పదవతరగతిలో ఉత్తీర్ణులైన దూదేకుల విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్నట్లు మండల బిసి సంఘం నాయకులు పెద్దలాలయ్య తెలిపారు. శుక్రవారం ఆయన బిసి సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి మండలంలోని అన్ని గ్రామాల్లో దూదేకుల కులస్తులైన విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతిలో పాసైన వారికి బహుమతులను అందజేస్తామన్నారు. ఈనెల 10న శెట్టివీడు బస్టాండు సమీపంలో ఉన్న చైతన్యబారతీ ఉన్నతపాఠశాలలో బహుమతులు అందజేస్తామన్నారు. బహుమతుల పంపిణీ, సన్మానసభ తర్వాత అక్కడే భోజనవసతి కల్పించామన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల దూదేకుల కులస్తులైన విద్యార్థినీ విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఉదయం 9గంటలకు సభ ప్రారంభమవుతుందని తెలిపారు.

# కౌమారదశలో జాగ్రత్తలు పాటించాలి

**-డిసిపిఓ స్వప్న**



**చాగలమర్రి, జూన్ 6, ప్రభాతవార్త:**
కౌమారం బాలబాలికలు విద్యతో పాటు శారీరక పుష్టి, మానసిక వికాసం, క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి కిశోర వికాసానికి జాగ్రత్తలు పాటించాలని జిల్లా బాల పరిరక్షణ అధికారి స్వప్నప్రియదర్శిని అన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన చాగలమర్రిలోని అంగన్‌వాడీకేంద్రాల్లో ఐసిడిఎస్ ఆళ్లగడ్డ ప్రాజెక్టు చాగలమర్రి మండల సూపర్‌వైజర్ సుశీల ఆధ్వర్యంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన కిశోరవికాస కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కౌమారబాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్వప్నప్రియదర్శిని మాట్లాడుతూ 11సంవత్సరాల నుంచి 18సంవత్సరాల లోపు బాలబాలికలు క్రీడలపై ఆసక్తి కలిగి ఉండాలన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక పరిపుష్టి, ప్రతిపనిలో చురుకుగా ఉంటారన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. తల్లిదండ్రులు కిషోర బాలబాలికలకు క్రీడలు, వ్యాయామం చేయుటకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సురేష్‌బాబు, మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్ గార్లెట్, మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రసన్న, ఆరోగ్యకార్యకర్త హసీనా, అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, హసీనా, వహీదా, మైమూన్, కాకిసుజాత, పాల్గొన్నారు.


# ఉపాధికూలీలను పెంచాలి



**చాగలమర్రి, జూన్ 6, ప్రభాతవార్త:**
పంచాయతీలలో జరుగుతున్న జాతీయ ఉపాధిహామీ పథకం క్రింద కూలీలను పెంచాలని ఎపిఓ ఖాసీం కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని కొత్తపల్లె పరిధిలో జరుగుతున్న ఉపాధిపనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఉపాధిహామీ క్రింద 800 మంది పనిచేస్తున్నారని, ఇంకా కూలీలను కూడ పెంచుతామన్నారు. నాణ్యతతో కూడిన పనులు నిర్వహించాలని, చేస్తున్న పనుల్లో ఏవైనా తేడాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి నిల్వ ప్రదేశాలను గుర్తించండి దోమలకు ఆవాసాలు లేకుండ చూడాలి

**: జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు**
**చాగలమర్రి, జూన్ 6, ప్రభాతవార్త:**



దోమలనివారణ కార్యక్రమంలో భాగంగా దోమలకు ఆవాసాలుగా ఉండే నీటినిల్వ ప్రదేశాలను గుర్తించి పారిశుద్ధ్యనివారణ చర్యలు చేపట్టాలని జిల్లా మలేరియా నివారణ అధికారి కామేశ్వరరావు అన్నారు. శుక్రవారం చాగలమర్రి మండల కేంద్రంలోని కొత్త ఎస్‌సి కాలనీలో అవగాహన కల్పిస్తూ మలేరియా మాసోత్సవంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ కాలానుగుణంగా వచ్చే మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ తదితర జ్వరాలు దోమల ద్వారా సంక్రమిస్తాయని వాటి నివారణకు సమిష్టి సహకారం అవసరమన్నారు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.అంజలి, జిల్లా మలేరియా సహాయక అధికారి అజయ్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, హెల్త్‌సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా దేవాలయ భూముల కౌలు వేలంపాటలు

**రుద్రవరం, జూన్ 6, ప్రభాతవార్త:**



మండలంలోని యల్లావత్తుల గ్రామంలో దేవాలయ భూముల కౌలు వేలంపాటలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. ఈవేలం పాటలు దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి బివి.నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి, నాగేశ్వరస్వామి ఆలయాలకు సంబంధించిన భూములకు వేలంపాట నిర్వహించగా రూ.2లక్షల ఆదాయం వచ్చినట్లు నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, ఆలయ సిబ్బంది, గ్రామసర్పంచ్ చంద్రమోహన్, గ్రామపెద్దలు, లక్ష్మిరెడ్డి, పుల్లయ్య, కృష్ణమూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ప్యాపిలి, జూన్6 ,ప్రభాతవార్త:**
ఎన్నికల సమయంలో ముస్లిం మైనారిటీలకు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డోన్ నియోజకవర్గ ఆవాజ్ అధ్యక్ష, కార్యదర్శులు జలదుర్గం రసూల్ , చిన్న రహిమాన్,జిల్లా నాయకులు అక్బర్ బాష డిమాండ్ చేశారు. మండలంలోని జలదుర్గం గ్రామంలో శుక్రవారం ఆవాజ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే పేద ముస్లిం ఆడపిల్లల వివాహానికి దుల్హన్ పథకం కింద లక్షరూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు, 50 సంవత్సరాలు దాటిన వారికి 4000 రూపాయల పింఛన్,18 సం" దాటినా మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని చెప్పారని, కానీ ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. గతంలో వైకాపా ప్రభుత్వం షాదీతోఫా పథకం కింద 50000 రూపాయలు ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వం దుల్హన్ పథకం అమలు చేస్తుందననే నమ్మకంతో అప్పులు చేసి వివాహాలు చేసిన పేద ఆడపిల్లల తల్లితండ్రులు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు స్పందించి దుల్హన్ పథకం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు హుస్సేన్ వలి, దస్తగిరి, గుండాల్ బాష, సలీంబాష, మహమ్మద్, మాబు, మాసుంవలి, అహమ్మద్ బాష, పెద్ద బషీర్, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


# లక్ష్మాపురంలో ఆలయాల నిర్మాణాలకు భూమిపూజ



**పగిడ్యాల, జూన్ 6,ప్రభాతవార్త;**
మండల పరిధిలోని లక్ష్మాపురంలో శుక్రవారం సుంకులాపరమేశ్వరీ, సవారమ్మల ఆలయ నిర్మాణాలకు భూమి పూజచేశారు. పురోహితులు వేదపండితుల మంత్రోశ్చరణతో భూమి పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మద్దిలేటి గౌడు, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు, సురేష్‌రెడ్డి,పెద్ద ఆంజనేయులు, సుంకన్న, బోయ రమణ, భూషిగౌడు, రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హిస్టరీ అధ్యాపకురాలు విజయలక్ష్మికి డాక్టర్‌రేట్

**కర్నూలు విద్య, జూన్ 6, ప్రభాతవార్తః**
క్లస్టర్ యూనివర్శిటి కెవిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు జి విజయలక్ష్మికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ అందజేసింది. ఈమె చరిత్ర ఆచార్యులు ఎన్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో తమిళనాడులో తెలుగు శాసనాలు సామాజిక సంస్కృతిక అధ్యాయనం అనే అంశంపై పరిశోధన చేసి సిద్దాంత గ్రంధాన్ని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సమ ర్పించారు. జి విజలక్ష్మికి



ఎస్వీయు పరీక్షల నిర్వాణ అధికారి డాక్టర్ బి రాజమాణిక్యం డాక్టరేట్‌ను జారీచేశారు. జి విజయలక్ష్మి మూడు పబ్లికేషన్లను అలాగే 14కు పైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పత్ర సమర్పణ చేయడంజరిగింది. డాక్టరేట్ అందుకున్న జి విజయలక్ష్మిను పరిశోధన గైడ్ డాక్టర్ ఎన్ కృష్ణారెడ్డిని ఉపకులపతి ఆచార్య వి వెంకట బసవరావు, రిజిష్టర్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్‌రెడ్డి, క్లస్టర్ యూనివర్శిటి అధ్యాపకులు తల్లిదండ్రులు జి అనంతయ్య, లలితమ్మ బోధన బోధనేతర సిబ్బంది అభినందించారు.


**IN THE COURT OF HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT : HYDERABAD. SA No. 447 OF 2024**

BETWEEN:
Smt. Beparam Asif Jahan. ...Applicant
**And**
State Bank of India and others. ...Respondents

**To: Respondents No. 2**
**Shaik Shakeer Basha,**
**S/o. Shaik Maqbool Basha,**
**Aged About: 35 Years, Gender: Male,**
**Occ: Business, R/o.45/24-K-26-10,**
**Azeemuddin Nagar,**
**Near Ayushman Hospital,**
**Kurnool District - 518 003.**

It is informed to you, that my client above named applicant filed the above SA No.447 of 2024 before the Hon'ble Debt's Recovery Tribunal - II, Hyderabad against you and the same was posted on 30.06.2025 and the Hon'ble Tribunal directed to serve the notice to you. This is for your information and notice for your appearance. If you do not appear on that day i.e., 30.06.2025 the matter will be decided on merits.

**Hence this Notice**

**D.RAGHAVULU**
ADVOCATE.
# H.No. 2-19-55/1, Plot No. 107 Road No. 1,
Street No. 8 Kalyanapuri, Uppal,
HYDERABAD 500013
CELL 9247362430

**Place: Hyderabad**
**Date: 06.06.2025**

**(By order of the Hon'ble Debts Recovery Tribunal – II, HYDERABAD)**

## ప్రభుత్వ స్థలము చూడండి వారంలో నిబంధనల ప్రకారము ఇళ్లపట్టాలు ఇపిస్తా : మంత్రి ఫరూక్

**: బాబు పాలనలో విలేకర్లపై దాడు ఉండవు**
**: యూనియన్‌లకు అతీతంగా వర్కింగ్ జర్నలిస్టులకు ప్రతిఫలాలు అందిస్తాం**

**నంద్యాల, జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి**

జర్నలిస్టుల హక్కులను కాపాడటానికి తాను నిరంతరము కృషి చేస్తానని మీ ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వంభూమి కోసం అన్వేశించండి వారంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేయిస్తానని రాష్ట్ర న్యాయశాఖ, ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ జర్నలిస్టుకలు భరోసా ఇచ్చారు. శుక్రవారము నంద్యాలోని మున్సిపల్ అఫీసు పక్కన ఉన్న కాంప్లెక్సులో ఇండియన్ రిపోటర్టర్ప్ అసోషియేషన్ కార్యాలయమును న్యాయ శాఖ మంత్రి యన్‌యండిఫరూక్ ప్రారంబించారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వం అందించే పథకాలను ప్రభుత్వం కార్యక్రమాలను ప్రజల దరిక చేరుస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తూ సావదానముంగా పరిస్కరింరేందుకు నిరంతరము కృషి చేస్తున్న ఫోర్త్ ఎస్టేల్(పాత్రికేయ) రంగానికి కూటిమి సర్కారు బాసటగా నిలుస్తుందన్నారు. జర్నలిస్టు న్యాయపరమైన హక్కులను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులు అడుగుతున్న ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాలు, అక్రెటేషన్‌లు అందిరివచ్చే విదముగా శ్రమిస్తామన్నారు. మీరు నంద్యాలో ప్రభుత్వం భూమి ఉంటే చూపించండి వారంలో అందరికి ఇళ్ల పట్టాలు పంపినీ చేస్తామన్నారు. మీరు చూపించే స్థలము బంజరు భూమి అయి ఉండాలని అలాగే మేము ఇచ్చిన చోట మీరు ఇల్ల నిర్మాణము చేపట్టాలన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు పాలనలో అనేక రకాలుగా లబ్ధి చేకూర్చామన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తామన్నారు.ఐరా కుటుంబ సభ్యులు కోరిన విదముగా 6 హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసకుని వెల్లి పరిస్కారము చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో యన్‌యండి ఫయాజ్ బాష మాట్లాడుతూ విలేకర్ల ఉన్న విషయాలను ప్రజలు ముందుకు తీసుకుని





రావాలని కోరారు. అది మాదైన వేరొకరిదైన సరే అప్పుడు సమస్యలు తెలుస్తాయ్నారు. నేషనల్ కాలేజి కరస్పాడెంట్ ఇతియాజ్ అహమ్మద్ మాట్లాడుతూ తెలుగు దేశం హయాంలో విలేకర్లకు అప్పుడు ఇప్పుడు న్యాయం జరుగుతుందని చెప్పారు. గోస్పాడు మండల కని ్వనరు తులషిరెడ్డి మాట్లాడుతూ విలేకర్లు పక్షపాతము లేకుండా అన్ని విషయాలు ప్రజల ముందుకు తీసుకు రావాలని కోరారు. అందుఓ బాగంగా మాకు రూ 5కోట్లుతో రోడ్డు ఏర్పాటు చేశారు మంత్రి కాని ఎవరు దానిని రాయలేదని అన్నారు. అనంతరము సీనియర్ జర్నలిస్టులను మంత్రి శాలువ కపి ్ప ఘనంగా సన్మానించారు.

## జాబ్‌మేళాను నిరుద్యోగయువత సద్వినియోగం చేసుకోవాలి

**నంద్యాల, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జాబ్‌మేళా పోస్టరును ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సోమశివారెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ జవహర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ నిరుదో ్యగయువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 16న శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మేళాకు పది ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. మేళాలో పది, ఐటిఐ, డిప్లోమా, ఇంటర్, డిగ్రీ, బిటెక్, డిఫార్మసీ, ఎంఫార్మసీ,పిజిపూర్తి చేసేన అభ్యర్థులు పాల్గొనేందుకు అర్హులన్నారు. ఇతర వివరములకు 763902328,9154830286 సెల్‌నెంబర్లకు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.




## ముస్లిం సోదరులకు, బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**: రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్ జూన్ 06 ప్రభాతవార్త**



బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఉన్న ముస్లిం సోదరులకు,వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లింల ఆరాధ్య గ్రంథం దివ్య ఖురాన్ ప్రకారం సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి మానవాళిని జాగృతపరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే పండగ బక్రీద్ అని, ఎంతో పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగ దాన గుణానికి, త్యాగానికి ప్రతీక అని వారు తెలిపారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు కొంత పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదు అనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ కలిగిస్తుందన్నారు.. ముస్లింలు అతి పవిత్రంగా భావించే హజ్ యాత్ర కూడా ప్రారంభం అయ్యే ఈ శుభ దినాలలో ఆ భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు. ముస్లిం సోదరులు అందరూ వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు

## శ్రీమఠానికి రూ.1.18 లక్షలు విరాళం

**మంత్రాలయం,జూన్ 6,ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామ మఠానికి ఓ భక్తురాలు రూ.1.18 లక్షలు విరాళం ఇచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు అనంతపురం జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన శ్రీమతి దివిజ హాస్విక సింగనమల అనే భక్తురాలు ఈ నగదును శ్రీమఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత విద్యాదానానికి ఇచ్చినట్లు తెలియజేశారు.ఈ భక్తురాలిని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## వాహనాల తనిఖీ



**వెలుగోడు, జూన్ 6, ప్రభాతవార్తః**

వెలుగోడు పట్టణంలోని పెట్రోల్ బంకు సమీపంలో శుక్రవారం ఎస్ఐ సురేష్ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈసందర ్భంగా వాహనాలకు సంబంధించిన ధృవపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సు రెన్స్ లేని పలు వాహనాలపై జరిమాన విధించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారి ఇరువైపుల వ్యాపారస్థులు వాహనాలను రోడ్డుకు అడ్డంగా ఉండకుండా పార్కింగ్‌చేసుకోవాలని వ్యాపారస్థులకు సూచించడం జరిగిందన్నారు. అలాగే మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి నడిపితే అలాంటి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

## రాంపల్లి సర్పంచ్ మణింద్ర తండ్రి రామాంజనేయులు ఆకస్మిక మృతి

**: కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**

**తుగ్గలి జూన్ 6 ప్రభాతవార్తః**

మండలం పరిధిలోనే రాంపల్లి సర్పంచ్ మనేంద్ర తండ్రి రామాంజనేయులు(58) గురువారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందడంతో శుక్రవారం రాంపల్లి గ్రామంలో అంత్యక్రియలు జరిగాయి. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, కేడిసిసి బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ రామచంద్ర రెడ్డి లు సర్పంచ్ మనేంద్ర ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి రామాంజనేయులు మృతి సంతాపం తెలియజేశారు. అలాగే వైఎస్ఆర్సిపి నాయకులు రాంపల్లి భాస్కర్ రెడ్డి, హోసూర్ చంద్రశేఖర్ రెడ్డి, పత్తికొండ ఎంపీపీ దాస్, నాగభూషణ్ రెడ్డి, తుగ్గలి మోహన్ రెడ్డి, రాతన ఉమామహేశ్వర్ రెడ్డి, శభాష్పురం హనుమంతు, గోపాల్ రెడ్డి, బసిరెడ్డి, సుధాకర్ రెడ్డి, గిరిగేట్ల విష్ణువర్ధన్ రెడ్డి, చక్రవర్తి, ఈశ్వర్ రెడ్డి, శభాష్పురం సర్పంచ్ గుటుపల్లి రవి, తదితరులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కూడా సర్పంచ్ మనేంద్ర ను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మా ,కేడీసీసీ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డిలు మాట్లాడుతూ రామాంజనేయులు మృతి తీవ్ర దిగ్భ్రాంతి గురిచేసిందన్నారు. వారి కుటుంబానికి తాము, వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.



# కడుపులు మండి.. నిరసనలు చేపట్టాం

- మా వెనుక ఏవరి ప్రొద్భలం లేదు
- అంగడికి, కంపెనీకి తేడా తెలియకుండా మాట్లాడితే ఎలా అమాత్య...
- ఎన్‌సిఎల్‌పి అర్డర్లను నిజంగా అమలుచేశారా..!? మాకేందుకు పాత బకాయిలు చెల్లించలేదు?
- మాజీ ఆర్థికమంత్రి బుగ్గనపై అవేదన వ్యక్తం చేసిన పాణ్యం సిమెంట్ కార్మికులు





**బేతంచెర్ల, జూన్ 6, ప్రభాతవార్తః** ప్రముఖ పాణ్యం సిమెంట్ ప్యాక్టరీలో కొన్ని నెలలుగా వేతనాలు లేక కడుపు మంటతోనే నిరసన దీక్షలు చేపట్టాం కానీ మా వెనుక ఏవరి ప్రొద్భలం లేదని కంపెనీకి అంగడికి తేడా తెలియకుండా మాజీ ఆర్థికమంత్రి మీరు మాట్లాడడమా నిజంగా ఎన్ఎల్‌పి అర్డర్‌ను అమలుచేసి ఉంటే మా పాత బకాయిలు ఎందుకు చెల్లించలేదు. రూ.22 కోట్లలో కేవలం రూ.2 కోట్లు మాత్రమే మాకు ఇచ్చి మిగిలిన రూ.20 కోట్లలో ఏవరికి ఎంత వాటా అని పాణ్యం సిమెంట్ కార్మికులు మాజీ ఆర్థికమంత్రి బుగ్గనపై అవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పాణ్యం సిమెంట్‌ప్యాక్టరీ కార్యకలాపాలను నిలిపివేయడంతో పాటు ఉద్యోగులను విధుల్లోకి తీసుకోకుండా వేధింపులకు గురిచేస్తున్నారని చేపట్టినిరసన కార్యక్రమం శుక్రవారం 5వ రోజుకు చేరుకుంది. ఈసందర ్భంగా కారి ్మక నాయకులు రామసుబ్బయ్య, మోజేష్, శ్రీనివాసులు, వలి తదితరులు మాట్లాడుతూ తమ నిరసనల దీక్షల వెనుక ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి ప్రొద్భలం ఉందని మాజీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడడం అవాస్తవం అన్నారు. పాత బకాయిలు చెల్లంచక విధుల్లోకి తీసుకోకపోవడం వల్లే తమ కడుపులు మండి కుటుంబాలు వీధినపడే దుస్థితికి చేరుకోవడం వల్లే నిరసన దీక్షలు చేపట్టామన్నారు. టిడిపి వర్గాలకు ప్యాక్టరీలో ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం అవాస్తవమన్నారు. వాళ్ళంగడి తెచ్చుకునేందుకు దీక్షలు చేపట్టారని అనడం ఎంతవరకు సమంజసమని ఆర్థికమంత్రిగా పనిచేసిన కంపెనీకి అంగడికి తేడా తెలియదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే జయసూర్యప్రకాష్‌రెడ్డి దృష్టికి మాగోడును తీసుకెళ్లడంతోనే 8 సార్లు యాజమాన్యంతో ఎమె ్మల్యే చర్చలు జరిపారని అయితే యాజమాన్యం అన్నిరకాల డిమాండ్లకు ఒప ్ప్కున్నా ఆ తరువాత మీ జోక్యంతో వారు వాటిని అమలు చేయడం లేదని వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇక ఎన్‌సిఎల్‌పి అర్డర్ గురించి మీరు మాతో మాట్లాడినప్పుడు నేను ఎన్‌సిఎల్‌పి అధికారులు కలిసి చేశాం అన్నమాట వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే సూర్యప్రకాష్‌రెడ్డి ప్యాక్టరీ కార్యకలాపాలను ప్రారంభించి కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతుంటే మీరు మాత్రం ఇటీవలే కొత్తవారిని ప్యాక్టరీలో చేర్పించి వేతనాలు ఇప్పించడం లేదా అని వారు ప్రశ్నించారు. ఇక వందల కోట్ల రూపాయల స్లాబ్‌ను అమ్ముకున్నది వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు. ఎన్‌సిఎల్‌పి అర్డర్ ప్రకారం పిఎఫ్ రూ.2 కోట్లు చెల్ల్లించాలని అర్డర్ ఇస్తే కేవలం రూ.94 లక్షలు చెల ్లించింది వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు. ఇలా చెబుతూ పోతే చాలనే ఉన్నాయన్నారు. ఏదో కొంతమంది చెప్పుడు మాటలు విని అర్థం లేని అరోపణలు చేయడం మీలాంటి వారికి తగదని వారన్నారు. ఇకనైనా ప్యాక్టరీ సమస్యను పరిష్కరించేలా కృషిచేసి మా నిరసనలకు మద్దతు ప్రకటించేలా ఉండాలని కోరారు.

కార్మికులకు న్యాయం జరిగేంతవరకు సంపూర్ణమద్దతు కొనసాగిస్తాంః టిడిపి నాయకులు-ః పాణ్యం సిమెంట్ ప్యాక్టరీ కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చాలని చేపట్టిన నిరసన దీక్షలకు తమ సంపూర్ణ మద్దతు కొనసాగిస్తామని టిడిపి మండల కన్వీనర్ యల్లా నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి తదితర నాయకులు అన్నారు. 5వ రోజు చేరుకున్న నిరసన దీక్షల శిబిరానికి చేరుకొని కార్మికులకు మద్దతు తెలిపారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ నిజంగానే సిమెంట్ నగర్‌ను గడిచిన ఐదు సంవత ్సరాల్లో అభివృద్ధి చేసి ఉంటే మరి గ్రామంలో ఉన్న ఓటర్ల సంఖ్య ఎందుకు తగ్గిందని వారు ప్రశ్నించారు. ఎలాంటి అభివృద్ధి లేదు, పాణ్యం సిమెంట్ ప్యాక్టరీ కార్యకలాపాలు లేకపోవడం వల్లే ఉపాధి లేక కార్మిక కుటుంబాలు ఊరివిడిచి వెళ్లాయన్న విషయాన్ని గుర్తించాలన్నారు. యాజమాన్యం వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేని యేడల కార్మికులు చేసే దీక్షలకు తమ మద్దతు కొనసాగుతుందని వారన్నారు. అయా కార్య క్రమాల్లో కార్మిక నాయకులు నాగరాజు, శ్రీను, వాసు, రాముడు, టిడిపి నాయకులు అంబాపురం సర ్పంచ్ శ్రీనివాసులు యాదవ్, వర్ధన్‌రెడ్డి, బుగ్గన ఆనంద్‌రెడ్డి, న్యాయవాది భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జాకీర్ ఉశేన్, కారి ్మకులు, నాయకులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి ..

**: కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



**కర్నూల్ మున్సిపాలిటీ జూన్ 2 ప్రభాతవార్త :** శుక్రవారం ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్‌గా నమోదు చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పేర్కొన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ స్టేషన్ కు బిఎల్ఓ ప్రభుత్వం తరపున ఉంటారని, రాజకీయ పార్టీల తరపున బిఎల్ఎ ద్వారా అర్హులైన వారితో దరఖాస్తు చేయించి ఓటర్‌గా నమోదు ను చేయించాలని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఎప్పుడైనా ఓటర్ నమోదు చేయించుకోవచ్చని ప్రతినిధులకు తెలియజేశారు. ఆన్ లైన్ ఓటర్ నమోదుకు సంబంధిత ఓటర్ ఫోన్ నెంబర్ కు వన్ టైం పాస్వర్డ్ వస్తుందని, దాని ద్వారా ఓటర్ నమోదు జరుగుతుందని తెలియజేశారు. ఫాం 6, 7, 8 నమోదుకు సైతం రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టి ఉంచుకుని సహకరించాలని కమిషనర్ కోరారు. ప్రతి నెలా ఈ సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ డబ్ల్యూ.ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వాసులకు ప్రతిష్టాత్మకమైన యోగ భూషణ్ అవార్డులు





**కర్నూల్ హాస్పిటల్ జోన్ 6 ప్రభాతవార్త :**

కర్నూలు జిల్లాకు చెందిన యోగ గురువులు డాక్టర్ ఎస్.ముంతాజ్ బేగం,రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టిలకు అఖిలభారత యోగ శిక్ష సంఘం జాతీయ అధ్యక్షులు మంగేష్ త్రివేది ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో అదియోగి యోగ భూషణ్ అవార్డులను ప్రకటించారు. 12 సంవత్సరాలుకు పైగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్విరామంగా యోగాలో సేవలందిస్తున్న వారికి ఈ జాతీయ వార్డు ప్రధానం చేస్తున్నట్లు మంగేష్ త్రివేది తెలిపారు. ఈ సందర్భంగా అవినాష్ శెట్టి,ముంతాజ్ బేగంలు మాట్లాడుతూ అఖిలభారత యోగ శిక్ష మహా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన ఢిల్లీలో అవార్డు అందుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తమను ప్రోత్సహించిన వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వాసులకు అవార్డు రావడం పట్ల రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం సీఈఓ విజయ్ కుమార్, అధ్యక్ష కార్యదర్శులు కేఈ జగదీష్ కుమార్, శ్రీనివాసులు, క్రీడా సంఘాల కార్యదర్శులు డాక్టర్ రుద్రా రెడ్డి, ఈశ్వర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## జననీ బ్యాంకు పేరుతోఖాతాదారులను మోసంచేసిన వ్యక్తులు అరెస్టు

**కోవెలకుంట్ల, జూన్ 6,ప్రభాతవార్త**



జననీ బ్యాంకు పేరుతో ఖాతాదారుల నుండి బారీగా డబ్బులు వసూలు చేసి వారికి డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన బ్యాంకు నిర్మాత కుమారుడు, ఇక్కడ స్థాపనకు సహకరించిన మహిళను అరెస్టు చేసినట్టు సిఐ హనుమంతునాయక్ చెప్పారు. సిఐ తెలిపిన వివరాల మేరకు కోవెలకుంట్ల పట్టణంలోని మహిళలను అదిక వడ్డీ పేరుతో అకరి ్షించి వారి వద్ద నుండి బారీగా నగదను, బ్యాండ్ల రూపములో కొందని మోసము చేశారని మోస పోయిన ఖాతాదారుల పిర్యాదు మేరకు వారిని అరెస్టు చేశామన్నారు. అందులో బాగంగా కడపజిల్లా చింతకొమ్మదిన్నె మండలం సోమవాండ్లపల్లెకు చెందిన అకుల వెంకటరమణ కోవెలకుంట్ల టౌన్ గడ్డ వీదికి చెందిన గువ్వల పద్మావతి వీరు ఇంకా కొంత మందితో కలిసి కుట్ర పన్ని పథకము ప్రకారము కోవెలకుంట్ల చుట్టుపక్కల ప్రజలతో డబ్బులు కట్టించి ఎక్కువ వడ్డీలు ఇస్తామని అశ చూపించి కొంత మందికి లోనులు ఇచ్చి నమ్మబలికి ప్రజల నుండి స్వీకరించిన డబ్బులను దుర్వినియోగము చేయుటకు పన్నాగము పన్ని జననీ బ్యాంకులో వేసిన డబ్బులను సిఈఓ వెంకటరమణ ఫోన్ పే నెంబరుకు లింక్ ఇప్పి ంచి డబ్బులను వేరు వేరు అకౌంటుకి బదలీ చేసుకుని మరియు వచ్చిన నగదు కూడా వారి సొంతానికి వాడుకుని రెండు సంవత్సరాలు మూడు సంవత్స రాలు పిక్సు డిపాజిట్ లు సేవింగ్ లు చేసుకున్న వారికి కాలం గడువు అయిపోయిన ఇప్పటికి సుమారు సంవత్సరము దగ్గరతున్న డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని అడిగితే బెదిరిస్తున్నారని పిర్యాదు రావడముతో 4వ తేదిన కోవెలకుంట్ల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడము జరిగిందని సిఐ చెప్పారు. ఈ కేసులో దర్యాప్తు చేయగా 5మంది వ్యక్తులు మోస పోయి డబ్బులు ఇచ్చినట్లు తెలియ చేశారు. మొత్తం డబ్బులు రూ 1345000 మోస పోయినట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా జననీ సంఘం నందు కట్టి డబ్బులు కట్టి కాలం గడిచిన ఇవ్వని వారుంటే వచ్చి పోలీసులను సంప్రదించాలని కోరారు. ఇలాంటి సొసైటీలనే నమ్మి ప్రజలు డబ్బులు కట్టవద్దని సిఐ చెప్పారు. ఈకేసుల ముద్దాయిలైన వెంకటరమణ కుమారుడు పద్మావతిలను అరెస్టు చేశామని చెప్పారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోండి

**ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్**
**నేడు బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనాలు**

**ఆత్మకూరు,జూన్06,ప్రభాతవార్త:**



సంప్రాదాయ పండుగలను శాంతియుతంగా జరుపుకునే విదంగా మైనార్టీ సోదరులు ముందుండాలని ఆత్మకూరు డిఎస్పీ ఆర్. రామాంజి నాయక్ తెలిపారు. నేడు బక్రీద్ పండుగ సందర్భంగా మైనార్టీ సోదరులకు ముందుగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో మైనార్టీ సోదరులు బక్రీద్ పండుగను మత సమరస్యంగా జరుపుకోవాలని వివరించారు. అన్నతమ్ముల కలసి మెలసి కులమతాలకు అతీతంగా ఉండాలని తెలియజేశారు. నేడు ప్రత్యేక ప్రార్థనాలతో మసీదుల దగ్గర ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. బక్రీద్ పండుగను శాంతి యుతంగా జరుపుకునే విదంగా మైనార్టీ సోదరులు ముందుండాలని తెలియజేశారు.

## హెల్త్ ఎడ్యుకేటర్ పోస్టు హోదా పేరునుడిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్" గా.. మార్పు చేయడం పట్ల హార్షం వ్యక్తం



**కర్నూల్ హాస్పిటల్ జూన్ 6 ప్రభాతవార్త**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ పోస్టు హోదా పేరును "డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్"గా మారుస్తూ జిఓ. 64, ప్రకారము ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణ బాబు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడము పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెల్త్ ఎడ్యుకేటర్స్ సర్వీస్ మరియు వెల్ఫేర్ అసోసియేషన్ కర్నూలు జిల్లా అసోసియేషన్ అధ్యక్షురాలు సుభాషిణి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర రెడ్డి, కృష్ణా రెడ్డి, జి, మల్లికార్జున, ఈశ్వరయ్య హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కర్నూలు డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్ పి శాంతి కల ఆమె చాంబర్లో కలిసి మెమొంటో ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ శాంతి కళా మాట్లాడుతూ నాలుగు ప్రధాన రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని సెంట్రల్ యూనివర్సిటీలలో పోస్ట్ గ్రాడ్యుకేషన్ పీజీ డి హెచ్ పి ఈ ఒక సంవత్సరం కోర్సు చదివిన వారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జోనల్ స్థాయిలో హెల్త్ ఎడ్యుకేటర్ పోస్టులు మంజూరు చేయడం జరిగింది ఇలా ఎవరైనా చదవాలి అనుకుంటే ఆఫీస్ వారిని సంప్రదించాలని తెలియజేశారు

## రోడ్డుభద్రతా నియమాలు పాటించండి

- సురక్షితంగా గమ్యం చేరుకోండి
- రు ద్రవరం ఎస్ఐ వరప్రసాద్



**రుద్రవరం, జూన్ 6, ప్రభాతవార్త**

వాహనదారులు రోడ్డుభద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని శిరువెళ్ల సిఐ దస్తగిరిబాబు, ఎస్ఐ వరప్రసాద్‌లు సూచించారు. శుక్రవారం మండలంలోని నరసాపురం గ్రామ నాలుగురోడ్లకూడలిలో వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాన్ని నడిపే ప్రతి ఒక్కరు లైసెన్సు కలిగి ఉండాలన్నారు. మద్య ం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదన్నారు. ఆటోల్లో లెక్కకు మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. వాహనాలకు సరైన గుర్తింపు పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేస్తామన్నారు. మైనర్ బాలురకు వాహనాలను ఇవ్వకూడదన్నారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డుభద్రతా నియమాలను పాటించి భద్రతను పొందాలని వారు సూచించారు.